# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 134 | వరంగల్ | శనివారం, 07 ఫిబ్రవరి 2026 | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# గిరిజనుల బాంధవుడు

# పొట్లపల్లి కమల మనోహర్ రావు

- తెలంగాణ గిరిజన సంక్షేమ చరిత్రలో పొట్లపల్లి అమరుడైన సేవకుడు
- నేటి తరాలకు మనోహర్ రావు సేవలు ఆదర్శం

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్‌లలో గిరిజనులు, వెనుకబడిన తరగతులు, దళితుల సంక్షేమం కోసం తన జీవితాంతం అంకితమైన అధికారి, సమాజ సేవకుడు, సమాజ శాస్త్ర వేత్తగా ప్రసిద్ధి చెందిన పొట్లపల్లి కమల మనోహర్ రావు జీవితం ఒక అద్భుతమైన ఉదాహరణ. 1919 డిసెంబరు 20న తెలంగాణలో జన్మించిన ఆయన.. 1995 ఫిబ్రవరి 17న కన్నుమూశారు. ఆయన సేవలు ఇప్పటికీ గిరిజన ప్రాంతాల్లో ప్రతిధ్వనిస్తున్నాయి.

## ప్రారంభ జీవితం, విద్యాభ్యాసం, పరిశోధనలు

కమల మనోహర్ రావు సాధారణ కుటుంబంలో జన్మించి, 1947లో పోస్ట్ గ్రాడ్యుయేట్ చేశారు. ప్రసిద్ధ మానవ శాస్త్రవేత్త ప్రొఫెసర్ క్రిస్టోఫ్ వాన్ ఫ్యూరర్‌హైమెండార్ఫ్ దృష్టిని ఆకర్షించారు. హైమెండార్ఫ్ 1946లో ఉస్మానియా యూనివర్సిటీలో మానవశాస్త్ర విభాగాన్ని స్థాపించగా కమల మనోహర్ రావు మొదటి బ్యాచ్ విద్యార్థుల్లో ఒకరు. ఆయన మార్గదర్శకత్వంలో గిరిజనులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ స్థాపనలో ట్రైనీ ఆర్గనైజర్‌గా చేరారు. వృత్తి జీవితంలో ముఖ్య సాధనలు స్పెషల్ సోషల్ సర్వీస్ ఆఫీసర్ గా (డిప్యూటీ కలెక్టర్ క్యాడర్‌లో) షెడ్యూల్డ్ ఏరియాల్లో మెజిస్టీరియల్ అధికారాలతో పని చేశారు. భూమి కేటాయింపు, తక్కువ వడ్డీ రుణాలు (తక్కవి), రెవెన్యూ సమస్యల పరిష్కారం చేశారు. వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్, నర్సంపేట, ములుగు తాలూకాల్లో 40,000 ఎకరాల భూమిని బంజారాలు, గిరిజనులు, షెడ్యూల్డ్ కులాలకు కేటాయించారు. ఇది భూసంస్కరణల్లో ఒక మైలురాయి. అశాంతి సమయాల్లో గిరిజనులను, వెనుకబడిన తరగతుల వారిని కొండల నుంచి సమతల ప్రాంతాలకు పునరావాసం చేసి, గృహనిర్మాణాలు, సౌకర్యాలు కల్పించారు.

**కీలక అంశాలు :** 1959లో గిరిజన సంక్షేమాన్ని సామాజిక సంక్షేమం నుంచి విభజించి, గిరిజన సంక్షేమ శాఖ స్థాపనకు నాయకత్వం వహించారు. ట్రైబల్ కల్చరల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ (19631964)గా పరిశోధన, శిక్షణ విభాగాలను నిర్వహించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (న్యూఢిల్లీ), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (మసూరీ)లో శిక్షణ పొందారు. జాయింట్ డైరెక్టర్, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ (1965). 1966లో స్థాపించిన గిరిజన సంక్షేమ శాఖ మొదటి డైరెక్టర్‌గా 1975 వరకు పనిచేశారు. బోర్డ్ ఆఫ్ రెవెన్యూ జాయింట్ సెక్రటరీగా కూడా వ్యవహరించారు. ఆయన ఆధ్వర్యంలో గిరిజన డెవలప్‌మెంట్ బ్లాక్‌లపై అంచనా అధ్యయనాలు, శ్రీకాకుళం జిల్లాలో ఏరియా ప్లానింగ్, ప్రభుత్వ ఆక్షన్ ప్లాన్‌ల ప్రకారం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేశారు. 1969లో గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ స్థాపనకు సహకరించారు - ఇది క్రెడిట్, వాణిజ్య, సంక్షేమ కార్యక్రమాలను ఏకీకృతం చేసి మధ్యవర్తుల దోపిడీని అరికట్టింది.



## పదవీ విరమణ అనంతరం..

1975లో పదవీ విరమణ తర్వాత కూడా 1985లో రుస్తమ్జీ కమిటీలో భాగంగా "స్ట్రీమ్‌లైనింగ్ ఆఫ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్" అనే నివేదిక సమర్పించారు. ఇందులో "సింగిల్ విండో అప్రోచ్", డిసెంట్రలైజ్డ్ సంస్థలు, చీఫ్ మినిస్టర్ అధ్యక్షత వహించే హైపవర్ కమిటీలు, ప్రాజెక్ట్ ఆఫీసర్లకు రెవెన్యూ, జ్యుడీషియల్ అధికారాలు సూచించారు. ఈ సిఫార్సులు ఇప్పటికీ పూర్తిగా అమలు కాకపోయినా, నిపుణులు ప్రశంసించారు. ప్రపంచ ప్రసిద్ధ మానవశాస్త్రవేత్త వెరియర్ ఎల్విన్ ఆయనను "సెంచరీలో గొప్ప ఫీల్డ్‌ఓరియెంటెడ్ ఫిలాన్‌త్రోపిస్ట్"గా, "రేరా ఏవిస్" (అరుదైన పక్షి) అని పేర్కొన్నారు. డా. వి.ఎన్. వి.కె. శాస్త్రి "అన్‌సంగ్ హీరో" అని వర్ణించారు.





## వారసత్వం – పీకేఎం ఫౌండేషన్

ఆయన కుమారుడు కలధర్ రావు పొట్లపల్లి అధ్యక్షత వహిస్తున్న పొట్లపల్లి కమల మనోహర్ రావు వై ఫౌండేషన్ (PKM Foundation) 2016 డిసెంబరులో ఆస్వరావుపల్లి గ్రామం, రఘునాథపల్లి మండలం, వరంగల్ జిల్లాలో స్థాపించబడింది. "మానవ సేవే మాధవ సేవ" అనే సూత్రంతో గ్రామీణ, స్లమ్ అభివృద్ధి, మహిళా సాధికారత, ఆరోగ్యం, వృత్తి విద్య, పర్యావరణ పరిరక్షణ, సాంస్కృతిక సంరక్షణలు చేపడుతోంది.

ఉదాహరణలు : దేవనార్ బ్లైండ్ స్కూల్‌లో 126 బాలికలకు నెలవారీ సానిటరీ ప్యాడ్‌లు, జనగాం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్‌లు, రఘునాథపల్లి బస్ స్టాండ్‌లో వాటర్ ప్యూరిఫైయర్‌లు స్థాపన మొదలైనవి. ఆయన జీవితం ఒక డాక్యుమెంటరీగా తీయబడుతోంది. తెలంగాణలో గ్రామీణ అసమానతలతో పోరాడుతున్న ఈ రోజుల్లో, పొట్లపల్లి కమల మనోహర్ రావు దృష్టి, సేవా భావన ఒక దీపస్తంభంగా నిలుస్తున్నాయి. నిజమైన పురోగతి అంటే బలహీనులను ఎదగనివ్వడమే అని ఆయన జీవితం చాటిచెబుతుంది.





# యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి రోజంతా ప్రచారం

## కలియ తిరుగుతూ ఓటేయాలని అభ్యర్థన

**పాలకుర్తి వాణి, తోరూరు టౌన్ :** మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శుక్రవారం రోజంతా తిరుగుతూ ఓటర్లను పార్టీ అభ్యర్థులకు ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. చిన్నపిల్లలను ఆడిస్తూ, మహిళలతో మాట్లాడుతూ పట్టణ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. మహిళలు రోజంతా వారి వెంట తిరుగుతూ.. ఉత్సాహభరితంగా ప్రచారం సాగుతుంది.









### నేడు మహాశివరాత్రి జాతరపై

# సమీక్ష సమావేశం

- హాజరు కానున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి లోని పుణ్యక్షేత్రమైన స్వయంభు సోమేశ్వర లక్ష్మీ నరసింహ ఆలయం వద్ద ఫిబ్రవరి 14 నుండి 18 వరకు జరిగే మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాల పై పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో శనివారం అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినట్టు దేవస్థానం ఈవో భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హాజరవుతున్నట్టు తెలిపారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లున్నారు.

## జనవార్ నవోదయలో

# 9, 11వ తరగతుల ప్రవేశ పరీక్షలు

**పాలకుర్తి వాణి, వరంగల్:** జవహర్ నవోదయ విద్యాలయం వరంగల్‌లో 202627 విద్యాసం వత్సరానికి 9వ, 11వ తరగతుల ప్రవేశ పరీక్షలు శనివారం (ఫిబ్రవరి 7) నిర్వహిస్తారు. 11వ తరగతి (11 గంటలు 1:30 గంటలు), 9వ తరగతి (11:151:45)కు 2486 మంది (1565 బాలురు, 921 బాలికలు) దరఖాస్తు చేశారు. 11 కేంద్రాల్లో పరీక్ష జరుగుతుంది. పరీక్ష రాసే అభ్యర్థులు ప్యాడ్, బ్లూ/బ్లాక్ పెన్ తప్పనిసరిగా తీసుకోవాలి. ధృవీకరణ పత్రం, ఫోటో, హాల్ టికెట్ తో ఉదయం 10:30కి కేంద్రానికి చేరుకోవాలి. వాచ్, కాలిక్యులేటర్, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకు రాకూడదని అధికారులు స్పష్టం చేశారు.





### బిఆర్ఎస్ శ్రేణుల

# ప్రచారం

- దయాకర్ రావు దంపతుల ఇంటింటా ప్రచారం

**పాలకుర్తి వాణి, తొర్రూరు:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలో టిఆర్ఎస్ శ్రేణులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. మాజీ మంత్రి దయాకర్ రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉష ఇంటింటా తిరుగుతూ ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓట్లను కోరుతున్నారు. ప్రచారంలో దయాకర్ రావు మిర్చీలు తింటూ, మహిళలతో ఆడుతూ, కల్లు తాగుతూ ఉత్సాహభరితంగా ఆకట్టుకున్నారు.







Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341